బీఆర్ఎస్‌లోకి వలసల జోరు

పోచారం సమక్షంలో కాంగ్రెస్ నుంచి చేరికలు

బీఆర్ఎస్‌లో చేరిన వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి, డీసీసీబీ మాజీ చైర్మన్ భాస్కర్‌రెడ్డి

బాన్సువాడ, మే 2 : బీఆర్ఎస్‌లోకి వలసలు జోరుగా కొనసాగుతున్నాయి. తాజాగా బాన్సువాడ డివిజన్ కేంద్రంలోని 14వ వార్డు కాంగ్రెస్ పార్టీకి చెందిన ఏఎంసీ మాజీ చైర్మన్ నార్ల రవీందర్ గుప్తా , సిర్న అశోక్ గుప్తా మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి సమక్షంలో గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి పోచారం గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నార్ల రవీందర్ గుప్తా మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేదలకు ఎంతో లబ్ధి చేకూర్చాయని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బాన్సువాడ పట్టణాన్ని మాజీ స్పీకర్, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి ఎంతో అభివృద్ధి చేశారని అన్నారు. పదేండ్లలో సుమారు రూ.10 వేల కోట్లతో అభివృద్ధి చేశారని కొనియాడారు. వివిధ పనులు చేపట్టారని తెలిపారు. రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి చాలా మంది బీఆర్ఎస్‌లోకి రానున్నారని అన్నారు. సొంత గూటికి చేరిన బుడగజంగం కాలనీ వాసులు మూడో వార్డులోని బుడగజంగం కాలనీ వాసులు ఎమ్మెల్యే పోచారం సమక్షంలో తిరిగి బీఆర్ఎస్‌లోకి చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బుధవారం కొంతమంది తమను తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ కండువాలు వేశారని, కానీ తాము పోచారం వెంటే ఉంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి డీసీసీబీ మాజీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి, రైతుబంధు సమితి జిల్లా కన్వీనర్ అంజిరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు ఏర్వాల కృష్ణారెడ్డి, గోపాల్ రెడ్డి, మహ్మద్ ఎజాస్, హకీం, పట్టణ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ , కార్యదర్శి నార్ల ఉదయ్ గుప్తా, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోహన్‌నాయక్ పాల్గొన్నారు.

ఓటరు స్లిప్పుల పంపిణీ

ఓటరు స్లిప్పులను పంపిణీ చేస్తున్న కార్యదర్శి

డోంగ్లీ, మే 2: ఈనెల 13వ తేదీన నిర్వహించనున్న లోక్‌సభ ఎన్నికల కోసం ఓటరు స్లిప్పుల పంపిణీ ప్రా రంభమైంది. మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆశిష్ ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లకు స్లిప్పులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు చాలా విలువైందని అన్నారు. అర్హులందరూ తప్పకుండా వినియోగించుకోవాలని సూచించారు.

బైక్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే

ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు

గాంధారి, మే 2: పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మండల కేంద్రంతోపాటు గుడిమెట్, మాధవపల్లి, కరక్‌వాడీ, బూర్గుల్, బొప్పాజీవాడీ గ్రామాల్లో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి సురేశ్ షెట్కార్‌ను గెలిపించాలని కోరారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.
కాంగ్రెస్ జడ్పీటీసీ కెతావత్ శంకర్‌నాయక్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు ఆయనకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జడ్పీటీసీతోపాటు పలువురు మాజీ సర్పంచులు, నాయకులు కాంగ్రెస్‌లో చేరారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

మాచారెడ్డి, మే 2 : కారు చెట్టును ఢీకొన్న సంఘటనలో ఒకరు అక్కడిక్కడే మృతి చెందిన సంఘటన మాచారెడ్డి మండలంలోని చుక్కాపూర్ గ్రామశివారులో గురువారం చోటు చేసుకుంది. ఎస్సై శ్రీనివాస్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. కామారెడ్డి పట్టణానికి చెందిన ఆలకుంట యాద నర్సయ్య(52) రెండు రోజుల క్రితం సిరిసిల్లలో జరిగిన ఎల్లమ్మ పండుగకు వెళ్లాడు. తిరిగి వస్తుండగా చుక్కాపూర్ గ్రామశివారులో చెట్టును బలంగా ఢీకొనడంతో కారునడుపుతున్న నర్సయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. కారులో ఉన్న అతని భార్య లలిత, మనవడు శివరాత్రి దిలీప్‌కు తీవ్రగాయాలయ్యాయి. వారిని కామారెడ్డి ఏరియా వైద్యశాలకు తరలించారు. స్థానికుల సహాయంతో కారులో ఉన్న నర్సయ్య మృతదేహాన్ని బయటికి తీశారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

రోడ్లపై ధాన్యం.. పొంచి ఉన్న ప్రమాదం

- ఆందోళనలో వాహనదారులు
- రైతులకు అవగాహన కల్పించని పోలీసులు

ధాన్యం కుప్పలపై ఏర్పాటు చేసిన బండరాళ్లు

జనగామ మర్రి నుంచి మాందాపూర్ వెళ్లే రోడ్డులో ఆరబోసిన ధాన్యం

బీబీపేట్, మే 2 : మండలంలోని ఆయా గ్రామాల్లో నూర్పిడి చేసిన ధాన్యాన్ని రోడ్లపై ఆరబోయడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని జనగామ మర్రి నుంచి మాందాపూర్ గ్రామానికి వెళ్లే ప్రధాన రోడ్డులో, జనగామ మర్రి నుంచి పాల్వంచ మర్రికి వెళ్లే ప్రధాన రోడ్డులో, బీబీపేట్ నుంచి తుజాల్‌పూర్‌కు, మల్కాపూర్, యాడారం, ఉప్పర్‌పల్లి, ఇస్సానగర్ తదితర గ్రామాల్లో రహదారులపై రైతులు పంటలను నూర్పిడి చేసి ఆరబెడుతున్నారు. రైతులు రోడ్డుపై ధాన్యం అరబెట్టిన సమయంలో రాళ్లను ఏర్పాటు చేయొద్దని, వాటితో ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనాదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నూర్పిడి పూర్తయిన అనంతరం రోడ్డును శుభ్రం చేయాలని వాహనాదారులు కోరుతున్నారు.

రోడ్లపై రాళ్లను ఏర్పాటు చేయకుండా రైతులకు అవగాహన కల్పించాలి

మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో రోడ్లపై ధాన్యం ఆరబెట్టే రైతులు కుప్పల వద్ద రాళ్లను ఏర్పాటు చేయకుండా పోలీసులు అవగాహన కల్పించాలని వాహనదారులు కోరుతున్నారు. ప్రమాదాలు జరగాకముందే పోలీసులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. గతంలో తుజాల్‌పూర్ రోడ్డులో ధాన్యం కుప్పల వద్ద రాళ్లు ఏర్పాటు చేయడంతో ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయన్నారు. ఇటీవల మాందాపూర్ గ్రామానికి చెందిన యువకులు బైక్‌పై మాందాపూర్ గ్రామానికి వస్తుండగా జనగామ మర్రి, మాందాపూర్ రోడ్డు ములమలుపులో ధాన్యం కుప్ప వద్ద రాళ్లను పెట్టడంతో వాటి ఢీకొని ప్రమాదం జరిగింది. పోలీసులు చొరవతీసుకొని రైతులకు, వాహనాదారులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు.

పారదర్శకంగా ర్యాండమైజేషన్ పూర్తి

జిల్లా ఎన్నికల అధికారి జితేశ్ వీ పాటిల్

కామారెడ్డి, మే 2 : ఈవీఎంల అనుబంధ ర్యాండమైజేషన్‌ను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పారదర్శకంగా పూర్తి చేశామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జితేశ్ వీ పాటిల్ అన్నారు. గురువారం ఈవీ ఎం గోదాములో ఇటీవల హైకోర్టు ఆదేశాల మేరకు రిలీజ్ అయిన 791 ఈవీఎంలతో పాటు రిజర్వులో ఉన్న 191 కలిపి మొత్తం 990 ఈవీఎంల అనుబంధ ర్యాండమైజేషన్‌ను పూర్తి చేశారు. జహీరాబాద్ పార్లమెంట్ స్థానానికి 19 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నందున అదనపు బ్యాలెట్ యూ నిట్లు అవసరం ఉన్నందున అనుబంధ ర్యాండమైజేషన్ చేశామని చెప్పారు. ఈ ఈవీఎంల మొదటి దశ పరిశీలన బుధవారం ఈసీఐఎల్ ఇంజినీర్లచే పూర్తి చేశామన్నారు. జుక్కల్‌కు 319, ఎల్లారెడ్డికి 338, కామారెడ్డికి 333 ఈవీఎంలను కేటాయిస్తున్నామన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రమోహన్, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల పర్యవేక్షకులు ఉమాలత తదితరులు పాల్గొన్నారు.

గోదాంలోని ఈవీఎంలను పరిశీలిస్తున్న కలెక్టర్ జితేశ్ వీ పాటిల్

రోడ్ షోను విజయవంతం చేయాలి

బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పోచారం భాస్కర్‌రెడ్డి

బీర్కూర్‌లో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న పోచారం భాస్కర్ రెడ్డి

నస్రుల్లాబాద్, ఏప్రిల్ 2 : బీర్కూర్ మండల కేంద్రంలో ఈ నెల 4వ తేదీన (శనివారం) నిర్వహించే రోడ్ షో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి పోచారం భాస్కర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి మాజీ స్పీకర్, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్ అధ్యక్షతన రోడ్ షో నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో ఎంపీపీ రఘు, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రాజు, ఎంపీటీసీ సందీప్, యూత్ అధ్యక్షుడు శశికాంత్, నాయకులు గంగారాం, మన్నాన్, సాయి, అప్పారావు, సాయి తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో తప్పక ఓటు వేయాలి

245 వ పోలింగ్ బూత్‌లో ప్రతిజ్ఞ చేయిస్తున్న నోడల్ అధికారి వెంకటేశ్

కామారెడ్డి, మే 2 : దేశ గతిని మార్చే ఓటు అనే వజ్రాయుధం మీ చేతిలో ఉందని, ఓటు ప్రాముఖ్యతను గుర్తెరిగి ఈ నెల 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తప్పక ఓటు వేయాలని స్వీప్ నోడల్ అధికారి వెంకటేశ్ అన్నారు. స్వీప్ కార్యక్రమాలలో భాగంగా గురువారం వాక్ టు పోలింగ్ స్టేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా తక్కువ శాతం ఓటింగ్ నమోదైన కామారెడ్డి పట్టణంలోని 245వ పోలింగ్ బూత్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం బాగున్నా పట్టణ ప్రాంతాల్లో వివిధ కారణాలరిత్యా తక్కువ శాతం ఓటింగ్ నమోదవుతున్నదని అన్నారు. వివిధ వర్గాల అభ్యర్థన మేరకు భారత ఎన్నికల సంఘం ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికల్లో పోలింగ్ సమయాన్ని ఒక గంట ఎక్కువగా చేసిందని చెప్పారు. ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ కొనసాగుతుందని తెలిపారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఓటు హక్కును ఉదయాన్నే వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం ఓటు ప్రాముఖ్యతను వివరించి, నేను ఖచ్చితంగా ఓటేస్తాను అని ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో తహసీల్దార్ జనార్దన్, బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికలపై పీవో, ఏపీవోలకు శిక్షణ

బాన్సువాడ రూరల్, మే 2 : ఈ నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల నిర్వాహణ, ఏవీఎంలు, వీవీప్యాట్లపై గురువారం దేశాయిపేట్ శ్రీరాంనారాయణ్‌ఖేడియ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ తరగతులను ఏర్పాటు చేశారు. బాన్సువాడ ఆర్డీవో రాథోడ్ రమేశ్ పోలింగ్ కేంద్రంలో పీవోలు, ఏపీవోలు అనుసరించాల్సిన అంశాలపై వివరించారు. పోలింగ్ ప్రారంభం నుంచి ఎన్నికలు ముగిసే వరకు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏవీఎంలలో సాంకేతిక సమస్యలు తలెత్తినప్పుడు తక్షణమే టెక్నికల్ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. తహసీల్దార్ వరప్రసాద్, పీవోలు, ఏపీవోలు తదితరులు ఉన్నారు.

పీవో, ఏపీవోల శిక్షణ తరగతుల్లో సూచనలిస్తున్న ఆర్డీవో రాథోడ్ రమేశ్

జోరుగా బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం

బోర్లంలో ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

బాన్సువాడ రూరల్, ఏప్రిల్ 2 : బీఆర్ఎస్ పార్టీ జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా గాలి అనిల్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని మండలంలోని బోర్లం గ్రామంలో బాన్సువాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నెర్రె నర్సింహులు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారుగుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని కరపత్రాలను పంపిణీ చేశారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో అత్యధిక పార్లమెంట్ స్థానాలు సాధిస్తామని అన్నారు. మాజీ స్పీకర్, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధితో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి అత్యధిక మెజార్టీ రానుందని భరోసా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్‌గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు గోపన్‌పల్లి సాయిలు, నాయకులు పర్వంరెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి, సయ్యద్ జలీల్, మన్నెచిన్న సాయిలు, సింగరి సంతోష్, సాయిలు, సురేశ్, గంగారాం, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో కొనసాగుతున్న ప్రచారం

బీబీపేట్, మే 2 : మండలంలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు గురువారం జోరుగా ప్రచారం చేశారు. ఆయా గ్రామాల వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తనిఖీల్లో రూ.7.44లక్షల

నగదు పట్టివేత

వినాయక్‌నగర్, మే 2 : నిజామాబాద్‌లో పోలీసులు గురువారం నిర్వహించిన తనిఖీల్లో రూ.7.44 లక్షల నగదు పట్టుబడినట్లు సీఐలు వెల్లడించారు. వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని గంజ్ ఏరియాలో ఎస్‌హెచ్‌వో విజయ్‌బాబు సూచనల మేరకు తనిఖీలు చేపట్టారు. నేతి శ్రావణ్ వద్ద రూ.4లక్షల నగదు లభించినట్లు పోలీసులు తెలిపారు. నగర సీఐ నరహరి సూచనల మేరకు టూ టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎస్సై రాము, ఏఎస్సై రామకృష్ణ, సిబ్బందితో కలిసి తనిఖీలు చేపట్టారు. శివాజీనగర్‌లో చెన్న శివకుమార్ వద్ద రూ.3.44 లక్షల నగదును పోలీసులు గుర్తించారు. వారి వద్ద సంబంధిత ధ్రువ పత్రాలు లేకపోవడంతో నగదును సీజ్ చేసి, ఎన్నికల అధికారులకు అప్పగించినట్లు పోలీసులు వెల్లడించారు.

రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తే

కేసులు నమోదు చేస్తాం

కామారెడ్డి, మే 2: రేషన్ బియ్యం అక్రమంగా రవాణా చేయకుండా జిల్లావ్యాప్తంగా విస్తృతంగా దాడులు చేస్తున్నామని అదనపు కలెక్టర్ చంద్రమోహన్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పౌర సరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది, విజిలెన్స్ బృందాలు, తహసీల్దార్లు తనిఖీ చేస్తున్నారని తెలిపారు. రేషన్ బియ్యాన్ని అక్రమంగా రవాణా చేస్తున్న వారిపై, నిల్వ చేస్తున్న వారిపై దాడిచేసి కేసులు నమోదు చేస్తున్నామని పేర్కొన్నారు. పీడీఎస్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్న చౌకధరల దుకాణాలపై కూడా కేసులు నమోదు చేస్తూ ఆస్తులను స్వాధీనం చేసుకుంటున్నామని తెలిపారు. జనవరి 2024నుంచి ఇప్పటివరకు జిల్లాలో 531.96 క్వింటాళ్ల బియ్యాన్ని సీజ్ చేయడంతోపాటు రూ.తొమ్మిది లక్షల21వేల విలువైన ఆస్తులను జప్తు చేసి, కేసులు నమోదు చేశామని పేర్కొన్నారు. అక్రమ రవాణాకు సంబంధించి సమాచారం అందిన వెంటనే దాడి చేసి తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా, నిల్వ కేంద్రాలపై దాడిచేసి 6-ఏ కేసులు నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు.

ఎన్నికల విధులను పారదర్శకంగా నిర్వహించాలి

కామారెడ్డి, మే 2 : లోక్‌సభ ఎన్నికల విధులను పారదర్శకంగా నిర్వహించాలని, పోటీ చేస్తున్న ప్రతి అభ్యర్థిని ఒకే తరహాలో చూడాలని సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేశ్ వ్యాస్ అన్నారు. న్యూఢిల్లీ నుంచి సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేశ్ వ్యాస్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, సన్నద్ధతపై గురువారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో హైదరాబాద్ నుంచి రాష్ట్ర ఎన్నికల కమిషన్ ముఖ్య ఎన్నికల అధికారి వికాస్ రాజ్, రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు, సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి కలెక్టర్ జితేశ్ వీ పాటిల్, ఎస్పీ సింధుశర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికలు నిర్వహిస్తున్న సమయంలో పారదర్శకంగా విధులు నిర్వహించాలని సూచించారు. అందరినీ సమానంగా చూడాలన్నారు. ఎన్నికల విధులు భారత ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పక్కాగా జరగాలని, ఎక్కడ ఏ చిన్న పొరపాటు రాకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పోటీలో ఎక్కువ మంది అభ్యర్థులు ఉన్న నియోజకవర్గాలకు అదనపు బ్యాలెట్ యూనిట్లు చేరుకున్నాయని అన్నారు. ఎన్నికల పోలింగ్ కన్నా ముందుగానే 100 శాతం ఇతర వసతులు కల్పించాలని సూచించారు. పోలింగ్ సమయంలో కేంద్ర ఎన్నికల కమిషన్ మార్పులు చేసిందని తెలిపారు. ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని చెప్పారు. కలెక్టర్ జితేశ్ వీ పాటిల్ మాట్లాడుతూ.. జిల్లాలో ఇప్పటివరకు 78 శాతం ఓటరు సమాచార స్లిప్పులు పంపిణీ చేశామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే సిబ్బంది కోసం ఎల్లారెడ్డి అసెంబ్లీ సెగ్మెంట్‌లో తహసీల్ కార్యాలయం, కామారెడ్డిలో జిల్లా సమీకృత కార్యాలయం, బిచ్కుందలో ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాలను, పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూములను ఏర్పాటు చేశామని అన్నారు. ఈ నెల 4, 5 వరకు హోం ఓటింగ్ పూర్తి చేసేందుకు 25 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఎన్నికల్లో డబ్బు, మద్యం తరలించకుండా తనిఖీలు నిర్వహిస్తూ నివారణ చర్యలు చేపట్టామని అన్నారు. సీ విజల్, 1950 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని, జిల్లాలో పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు సన్నద్ధంగా ఉన్నామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఏఎో మసూర్ అహ్మద్, ఎన్నికల విభాగం అధికారులు ప్రేమ్‌కుమార్, సుమలత, సరళ, స్వప్న, ఇందిరా ప్రియదర్శిని పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ జితేశ్ వీ పాటిల్, ఎస్పీ సింధుశర్మ

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్
WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16k to 18k, ఏజెంట్ కమీషన్ 6k. Ph: 9640258899, 9640468899
NT-311845-All
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే.
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

టేకు దుంగల పట్టివేత

ఎల్లారెడ్డి, మే 2: ఎల్లారెడ్డి బల్దియా పరిధిలోని దేవునిపల్లి గ్రామం వద్ద బైక్‌పై అక్రమంగా తరలిస్తున్న టేకు దుంగలను పట్టుకున్నట్లు ఫారెస్ట్ బేస్ క్యాంపు అధికారి హరి తెలిపారు. మండలంలోని అడ్విలింగాల అటవీప్రాంతం నుంచి ఎల్లారెడ్డి పట్టణానికి చెందిన చిరంజీవి తన పల్సర్ బైక్‌పై బుధవారం రాత్రి ఐదు టేకు దుంగలను తరలిస్తున్నాడు. తమకు అందిన పక్కా సమాచారం మేరకు కలప దుంగలు, బైక్‌ను పట్టుకొని అటవీశాఖ రేంజ్ కార్యాలయానికి తరలించినట్లు తెలిపారు.

స్వాధీనం చేసుకున్న టేకు దుంగలు

బైక్‌ను ఢీకొన్న ఆర్టీసీ బస్సు

పోలీసు సిబ్బందికి గాయాలు

ప్రమాదానికి కారణమైన ఆర్టీసీ బస్సు

ప్రమాదంలో గాయపడిన యాదగిరి, మోతీలాల్

గాంధారి, మే 2: బైక్‌పై వెళ్తున్న పోలీసు సిబ్బందిని ఆర్టీసీ బస్సు ఢీకొన్న ఘటన మండలంలో గురువారం చోటుచేసుకున్నది. ఎస్సై ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం.. గాంధారి పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహించే కానిస్టేబుల్ యాదగిరి, హోంగార్డు మోతీలాల్ గురువారం డయల్ 100కు కాల్ రావడంతో మేడిపల్లి గ్రామానికి బైక్‌పై వెళ్లారు. తిరిగి గాంధారికి వస్తుండగా.. తిమ్మాపూర్ సమీపంలో వారు నడుపుతున్న బ్లూ కోర్ట్ బైక్‌ను వెనుక నుంచి వచ్చిన కామారెడ్డి డిపోనకు చెందిన ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ప్రమాదంలో కానిస్టేబుల్ యాదగిరి తలకు గాయాలు కావడంతోపాటు కుడి భుజం విరిగింది. హోంగార్డు మోతీలాల్ కుడి భుజం విరిగింది. యాదగిరిని హైదరాబాద్‌కు, మోతీలాల్‌ను నిజామాబాద్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

హామీలను విస్మరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్

ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్

రామారెడ్డి, మే 2: అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టాక అమలు చేయడం లేదని ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ విమర్శించారు. రామారెడ్డి, గొల్లపల్లి గ్రామాల్లో ఆయన గురువారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఉపాధి పనులు చేపడుతున్న కూలీలతో మాట్లాడారు. వరికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఇవ్వడం లేదని, ఐదెకరాలు ఉన్న రైతులకు ఇప్పటివరకు రైతుబంధు రాలేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసే విషయంలో ప్రజలు ఆలోచించాలని పిలుపునిచ్చారు. బీజేపీ మతతత్వ పార్టీ అన్నారు. కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, నిత్యావసర వస్తువుల ధరలను పెంచి పేద, మధ్య తరగతి ప్రజలను ఆర్థికంగా ఇబ్బందుల పాలు చేసిందన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆయనతోపాటు ఎంపీపీ నారెడ్డి దశరథ్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రంగు రవీందర్‌గౌడ్, సీనియర్ నాయకుడు గురజాల నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.